# ప్రేమించిన మనిషి

## మురయా

"**ఇంతకూ** నీ పేరేమిటి?"

"ఆ ఊ సేల! ఏదో ఇద్దరం మనసు పడ్డాం. ఇలా జరిగిపోనాది. నిన్ను అడిగానా ఏంటి నీ పేరేంటి అని? నువ్వు చెప్పినావా ఏంటి?"

"ఉట్టినే పేరడిగితే అంత కోపం దేనికీ? నా పేరు రామలావు. యూనివర్సిటీలో-అంటే విశ్వవిద్యాలయంలో ఎమ్. ఎ. మొదటి సంవత్సరం చదువుతున్నాను. మహారాణిపేటలో ఒక ప్రయివేటు హాస్టలులో ఉంటున్నాను. మరి ఇప్పుడు చెప్పు నీ పేరు-వేరే అభ్యంతరం లేకపోతే."

"అబ్బెంతరం ఏమీలేదు. ముత్తాలు నా పేరు."

"ముత్యాలు అను."

"నా నలానే అంతా. ఏం చేత్తావేంటి?"

"బుగ్గలు సాగదీస్తా!"

"ఓ సింతే గద!" అంటూ నవ్వింది ముత్యాలు. అతని ముందు ముత్యాలు వెదజల్లినట్లు అయింది. అతను ఆమెవంక ఆప్యాయంగా చూశాడు. 'ముచ్చటగా ఉన్నది' అనుకొన్నాడతను. 'లోలకులు, ముక్కెర తీసేసి చిన్న దుద్దులు మాత్రమే పెట్టుకొంటే ఆమె మరింత అందంగా ఉంటుంది' అనికూడా అనుకొన్నాడు. నాగరకత నేర్చుకొంటే ఆమె ఎంత ఆకర్షణీయంగా ఉంటుందో ఊహించుకొన్నాడు. తన ఊహలకు అనుగుణంగా ఆమెను పూర్తిగా మార్చాలని అతను ఉబలాటపడ్డాడు కూడాను.

రామలావు సంతోషంతో పొంగిపోతూ నవ్వుతూ ఆమె ముఖంలో ముఖం పెట్టి "ముత్యాలూ, నీ కోసం రేపు మధ్యాహ్నం మంచి రాళ్ళుదుద్దులు తెస్తాను. ఇవి మార్చి అవి పెట్టుకొంటావా?" అన్నాడు.

"సదువుకొనే స్టూడెంటు కుర్రోళ్ళకాడ అంత డబ్బుంటదా! ఏదో బులిపిద్దామని అంటావున్నావు. అది సరే. ఏంటి అలా సూత్తున్నావు, అంత మురిసిపోతున్నావు! అలా నవ్వేస్తున్నావు. మరి సూడకు. నా సూరికె రెచ్చిపోతాను. అయినా ఇంక నువ్వెల్ల రాదూ! సానా పొద్దోయింది. ఆ మాటకేంగాని, నువ్వు మళ్ళీ మరాణి పేటకు ఎల్లాలంటే సానా దూరం. మరెల్లు, మరెల్లు" అంటూ ముత్యాలు అతన్ని చెయ్యి పట్టుకొని తీసుకొని వెళ్ళి తలుపు తీసి బయటకు తొంగిచూసి నెమ్మదిగా "ఊం! ఎల్లింక. రేపు ఒళ్ళొత్తా అన్నావుగా. అందుకని ఒగ్గేత్తున్నా. రేపు ఒళ్ళోరా. నాకు చెవులకు కమ్మలు బాగుంటాయా? సరె. ఒట్టుకొచ్చేయ్! కాని నా నడగలేదు సుమా" అన్నది.

అతను తల వంచుకొని బయటకు నడిచాడు. అతను హాస్టలుకు చేరుకొనేదాకా ఆమెను గురించే ఆలోచించాడు. ఇటువంటి మనిషితో ఇటువంటి సంబంధం పెట్టుకోవడం ఏమైనా బాగుందా! మర్యాద, సంస్కారం ఉన్నవాడు ఇలా చేస్తాడా? ఇదెక్కడికి దారి తీస్తుందో! ఎన్నో ప్రశ్నలు. ఎన్నో భయాలు. అతను వేటినీ లక్ష్యపెట్టలేదు. 'పెద్ద ప్రయత్నం లేకుండా చేజిక్కిన ఈ అవకాశం ఉట్టినే జారవిడుచుకుంటానా? మనిషి నాగరకంగా లేకపోయినా ఎంత ఆరోగ్యంగా, పొంకంగా ఉన్నది! పైగా ఇందులో నా బలవంతం ఏమీ లేదు. ప్రతిసారీ తనే ముందుకు వస్తున్నది. అటువంటప్పుడు మరేం భయం లేదు' అనుకొని అతను సర్దిచెప్పుకొన్నాడు.

రామలావుకు ముత్యాలుతో పరిచయమై నెల రోజులు ఇట్టే గడిచిపోయాయి.

ఆ రోజు రాత్రి సినిమాకు వెళ్ళి వస్తుండగా వర్షం పట్టుకొన్నది. దగ్గర దారి కదా అని సందులోకి జొరబడ్డాడు. సందులో సగందాకా వచ్చేసరికి వర్షం మరీ ఎక్కువ అయింది. అతను బాగా తడిశాడు. పెంకుటింటి వసారా కన్పిస్తే వెళ్ళి తల దాచుకొన్నాడు. ఎంత సేపైనా వర్షం తగ్గలేదు. పైగా ఈదురుగాలి వీస్తున్నది. ఇంటి గుమ్మం పక్కగా ఉన్న కిటికీ రెక్కలు కొట్టుకొంటున్నాయి.

ముత్యాలు చుట్టముక్క బయట పారేసి కిటికీ తలుపులు మూయబోయింది. వానలో పూర్తిగా తడిసి, వసారాలో గోడ పక్కగా నిలబడిన రామలావును చూసింది. ఎంగిలి చుట్టపీక మీద పడినందుకు అతను అప్రయత్నంగా "ఛీ, ఛీ" అన్నాడు. కొన్ని క్షణాల తర్వాత ఆమె చప్పున తలుపు తీసింది. గుమ్మంలో నిలబడి "ఓరు? అరె, సూడనేదు సుమా లోనికి ఒళ్ళొచ్చెయ్. తుడుసుకొందువుగాని" అన్నది ఆమె కొంచెం పెద్దగా. అతను సంకోచిస్తూ లోపలకు వెళ్ళాడు. కుర్చీలో కూరోమన్నది. 'ఇదేం కుర్చీ' అనుకొంటూ అతను కూర్చున్నాడు. ఆమె అతని వంక చాలా సేపు పరీక్షగా చూసింది. అతని అందచందాలు గమనించింది. 'మగవాడికి ఇంత అందం దేనికి' అనుకొన్నది. నవ్వుకొన్నది. పెట్టెలో నుంచి మంచి తువ్వాలు తెచ్చి చేతికి ఇచ్చి, "ముందు తల తుడుసుకో!" అన్నది.

అతను "వద్దు. అక్కర్లేదు" అంటూ గది నాలుగువైపులా కలయచూశాడు. చుట్ట కాల్చి పారేసినవాళ్ళు ఎవరో అనీ, ఒకవేళ అతడెవరో లోపలకు వెళ్ళాడేమోననీ వెనుక గదివైపు కూడా చూశాడు. ఎక్కడా అలికిడి విన్పించలేదు. అనుమానంగా ఆమె వంక చూస్తూ అతను నెమ్మదిగా "ఇంతకూ చుట్ట కాల్చిం దెవరూ?" అని అడిగాడు.

"ఎవరేంటి? నాను. ఆ ఊసు నీకేల? నీమీన పడిందనా? సూడనేదన్నాగా! అందుకేగా కొత్త తువ్వాలు ఇచ్చాను. తుడుసుకో మరి" అన్నది ముత్యాలు అతని ముందుకు వస్తూ.

"అక్కర్లేదని చెప్పాగా. అయినా నీ తువ్వాలు పాడు చెయ్యడం ఎందుకూ!" అంటూ అతను ఆమెవంక మళ్ళీ పరీక్షగా చూశాడు.

'ఒట్టి ముడిసరుకు. కాని, ఎంత పొంకంగా ఉన్నదో!' అనుకొన్నాడు. బలంగా, నున్నగా ఉన్న ఆమె భుజాలు కన్పించాయి. ఎత్తుగా, పొంకంగా ఉన్న వక్షోజాలు కన్పించాయి. అతనికి ఒళ్ళంతా గగుర్పొడిచింది. చిరునవ్వు నవ్వుతూ ఓసారి ఆమె ముఖం వంక చూసి, వెంటనే తల వంచుకొన్నాడు. ఆమె అది గమనించిందో ఏమో చీరకొంగు భుజాలపై కప్పుకొన్నది.

నెమ్మదిగా దగ్గరకు వచ్చి పక్కగా నిలబడి

## గమనిక

'ప్రేమించిన మనిషి', 'తాతగారి అబ్బాయి', 'వారసుడు' అనే విడివిడి శీర్షికలతో ప్రసిద్ధ రచయిత శ్రీ మురయా మూడు భాగాలుగా రచించిన ఒక కుటుంబ కథలోని మొదటి భాగాన్ని ఈ సంచికనుండి ప్రారంభిస్తున్నాము. మిగతా రెండు, మూడు భాగాలను వరుస సంచికలలో ప్రచురిస్తాము.

- ఎడిటర్


Bali

"తల తుడుసుకో అంటే అలా నూత్తావేంటి?" అంటూ ఆమె తనే తల తుడిచింది. తువ్వాలుతో ముఖం అంతా అద్దింది. చేతులుకూడా తుడిచింది.

"ఏంటీ, అలా వణుకుతున్నావ్? ఈమాత్రం ఆనలో తడిత్తేనే చలేత్తోందా ఏటి?" అన్నది.

అతను కొంచెం భయపడ్డాడు. ఆ భయాన్ని కప్పిపుచ్చుకొంటూ అతను నెమ్మదిగా "వాన తగ్గిందేమో! నేను రూముకు వెళతాను. ఎవరైనా వస్తే బాగుండదు" అన్నాడు.

ఆమె వెళ్ళి తలుపుతీసి చూసింది. జోరున వాన కురుస్తూనే ఉన్నది. ఈదురుగాలి వీస్తూనే ఉన్నది. కొన్ని క్షణాలు ఆమె అక్కడే నిలబడింది. ఒకసారి వానజల్లు ఒంటిమీద వడింది. ఆమె సగం తడిసింది. చప్పున తలుపు మూసి గడియ వేసింది.

"మరెట్టా! ఆన తగ్గనేదు. ఉండిపో. మరేం భయం నేదులే" అంటూ లోపలకు వస్తూ చీరకొంగుతో ముఖం, చేతులు తుడుచుకొన్నది. చీర కుచ్చెళ్ళు క్రిందకు లాక్కుని కాళ్ళు తుడుచుకొన్నది. అరటిబోదెల్లా ఉన్న ఆమె కాళ్ళు కన్పించాయి. అతను తల వంచుకొన్నాడు.

'ఇంత లావు కడియాలు వేసుకొన్నది. కాళ్ళకు బరువు కాదా" అనుకొన్నాడతను. ఆమె నవ్వుతూ "ముందు ఆ సొక్కా ఇప్పి ఇలా ఆరేసుకో" అన్నది. అతను అలాగే చేశాడు. ఆమె ఆ గదిలో ఒక మూలకు వెళ్ళి మోకాళ్ళు ముడుచుకొని కూర్చుని మళ్ళీ చుట్ట వెలిగించే ప్రయత్నం చేస్తుంటే, అతను ఆమె దగ్గరకు వెళ్ళి-"ఇదుగో, చూడు! ఆడవాళ్ళు చుట్టలు కాలుస్తారా ఎక్కడైనా! సరే! కాలుస్తారనుకో ఈ ఊళ్ళో! కాని ఇప్పుడేగా కాల్చావు. నేను వెళ్ళాక కాల్చుకో. సరేనా! అన్నాడు.

"నా ఇంట్లో నాను సుట్ట కాలిత్తే నీకేం అంట? నా ఇట్టం. ఓహో! దొరవోరికి ఆసన పడదా ఏంటి? ఊఁ...ఊఁ" అంట ముత్యాలు దీర్ఘాలు తీసింది.

మూతి మూడు వంకరలు త్రిప్పింది. చేతులు అడ్డంగా త్రిప్పింది.

అతను నెమ్మదిగా లేచి వెళ్ళి కిటికీ తలుపులు తీశాడు. కొంచెం వానన తగ్గినట్టనిపించింది. ఆరవేసిన చొక్కా తీసి భుజాన వేసుకొన్నాడు. వీధి గుమ్మం దగ్గరకు వెళ్ళాడు. గడియ తీయబోతుండగా ఆమె చప్పున అతని దగ్గరకు వచ్చి నవ్వుతూ-"ఏం-కోవం ఒళ్ళొచ్చిందా ఏంటి? వస్లే. సుట్ట కాల్చనులే.



అద్దు పొగ ఏ స్నేహేగానీ నాకు తోచదు. ఆన తగ్గనీ పోదూగాని" అన్నది.

అతను ఆమె మాటలు విన్పించుకోకుండా తలుపు తీయబోతుంటే, ఆమె నెమ్మదిగా "ఈ పాలికి ఒగ్గేయ్. నుట్ట ముట్టుకోను" అంటూ అతని రెండు చేతులూ పట్టుకొన్నది. అతనిలో ఏదో పొంగు వచ్చింది. తమాయించుకొన్నాడు. కొన్ని క్షణాల తర్వాత ఎన్నడూ లేనిది ఆమెకు వింత ఆవేశం వచ్చింది. ఏమాత్రం నిభాయించుకోలేకపోయింది. హఠాత్తుగా అతన్ని గాఢంగా కౌగలించుకొన్నది. అతని నుదుటిపైనా, చెక్కిళ్ళపైనా, పెదిమలపైనా గట్టిగా ముద్దు పెట్టుకొన్నది. అతను ఆమె మెడకింద ముద్దు పెట్టుకొన్నాడు. కొన్ని క్షణాల తర్వాత ఆమె దూరంగా జరిగి నిలబడి అతని చేతులు తన భుజాలపైన వేసుకొని ముఖంలోకి చూస్తూ, "నాను బాగున్నానా?" అన్నది.

"బాగున్నావు కనుకనే . . ." ఆగిపోయాడతను.

దూరంగా వెళ్ళి ఆమె వంక అలా చూస్తూ నిలబడి ఉన్న అతన్ని కవ్విస్తూ "నీకేం తెల్లదల్లే ఉందే!" అంటూ ముసిముసి నవ్వులు నవ్వింది.

తూర్పు తెలతెలవారుతుండగా అతను తలుపు తీసుకొని బయటకు వెళ్ళాడు.

## 2

"ఏంటి. నువ్వు మాట తప్పావేంటి?" గుమ్మంలోనే చనువుగా పలుకరించింది ముత్యాలు. మూడు నెలల్లో ముత్యాలులో వచ్చిన మార్పు గమనిస్తూ రామారావు గుమ్మంలోనే నిలబడి పోయాడు.

ఉతికి ఆరవేసిన నూరో నంబరు ఊదా రంగు నూలుచీర కట్టింది ముత్యాలు. బాడీ కన్పించేటంత పల్చని తెల్లని జాకెట్టు వేసుకొన్నది. ముక్కెర తీసేసింది. చెవులకు కొత్త రకం రాళ్ళ దుద్దులు పెట్టుకొన్నది. ముఖాన పౌడరు రాసుకొన్నది. నుదుట చిన్న బొట్టు పెట్టుకొన్నది. చేతులకు చవకరకం గాజులు వేసుకొన్నది.

'అలంకారం అంతా బాగానే ఉంది కాని, ఈ కొప్పేమిటి అప్పలమ్మలా!' అనుకొన్నాడు.

"చక్కగా జడ అల్లుకోలేవా?"

"నా సేతకాదు."

"నాకు చేతకాదు అను."

"నడేలే."

"సర్లెండి అను."

"అన్నింటికీ ఇలా తప్పుపడితే ఎలాగంటి? అలా అయితే నాను మాటాడకుండా ఉండిపోవాలనా ఏంటి నువ్వనడం?"

"ఇదుగో- నువ్విలా మాట్లాడితే నేనింక నీ గుమ్మంలోకే రాను."

"అయితే ఒగ్గేస్తావా నన్ను?"

"ఆహా!"

"అది నీ వొల్లకాదు. ఆ ఇనయం నాకు తెల్దనుకొన్నావా? అమద్దె మా ఊరొల్లినప్పుడు ఆరం రోజులు కన్పడకపొయ్యేసరికి చిన్నదొరగోరు గిలగిల్లాడి పోనారు. అవునా, కాదా! పామీన ఒట్టేసి సెప్పు" అంటూ ఆమె అతని చెయ్యి పట్టుకొని నెత్తిమీద పెట్టుకొన్నది.

అతను అప్రయత్నంగా "నిజమే" అన్నాడు. కొన్ని క్షణాల తర్వాత ఆమె తలపై నిమురుతూ. "నిన్ను చూడకుండా ఉండలేక పోతున్న మాట నిజమే. కాని నేను చేస్తున్న ప్రయత్నం అంతా బూడిదపాలు చేస్తున్నందుకు కోపం వస్తున్నది. కాని ఏం చెయ్యను?"

"కొట్టు-తన్ను-జుట్టట్టుకో."

"ఛీ, ఛీ! అలా ఎప్పుడూ చెయ్యను. అయి


# వాయువు ప్రకోపించిందా?
# గేస్ట్రోజెన్
## వెంటనే ఉపశమనం ఇస్తుంది




Manufactured by
MANGALAM PHARMACEUTICALS & LABORATORIES
Coimbatore 641 011
Mfg. Lic No. 123

మీరు ఏటి పేటిలోనైనా అవస్థపడుతున్నారా?
• హైపర్ ఏసిడిటి • అజీర్తి వాయు ప్రకోపము • తేన్పులు • మలబద్ధకము • ఆకలి లేకపోవడం • ఒక్కొక్కప్పుడు కడుపు ఉబ్బటం • మత్తుగా వుండటం • అలసట • ఆయాసం • బద్ధకం • ఆందోళన • భోజనం చెయ్యగానే కడుపులో మంట • వెంట వెంటనే మల విసర్జన చెయ్యాలని అనిపించడం • మలంలో శ్లేష్మం • వాంతులు • వికారం • రుచిలేక పోవడం • డొక్కిరి బిక్కిరి అయినట్టు అనిపించడం • పక్కలనా, కీళ్ళలోనూ బాగా నొప్పి • కడుపు క్రింది భాగంలో బరువుగా ఉండటం • కడుపు వాచడం • అసహాయతగా అనిపించడం • రక్తం లేక పాలిపోవడం • శ్లేష్మం వల్ల గుండెంలో పట్టడం • దగ్గు • శారీకంగా అలసిపోవడం మొదలైనవి. "గేస్ట్రోజెన్" యీ బాధలన్నింటికి చికిత్స చేస్తుంది. ఇది చురుకుగా పనిచేసే 'ఆయుర్వేదపు' మందు. ఇది పౌడర్, కాప్స్యూల్ యీ రెంటిలోనూ దొరుకుతుంది.

గేస్ట్రోజెన్
మందుల దుకాణాలు అన్నిట్లోనూ దొరుకుతుంది.

స్టాకిస్టులు మరియు డిస్ట్రిబ్యూటర్లు:
హైదరాబాద్: మెస్సర్స్ జ్యోతి మెడికల్ హాల్, నెం.28, మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాదు3 ఫోన్: 74293. మెసర్స్ ప్రకాష్ మెడికల్ హాల్ ఇబామియా బజార్, హైదరాబాదు. మెసర్స్ శ్రీ దుర్గా మెడికల్ హాల్, మంగల్‌ఘాట్, హైదరాబాద్. మెసర్స్ సన్‌దీప్ మెడికల్ స్టోర్సు, హైదరాబాదు. విజయవాడ: మెసర్స్ రియల్ కెమిస్ట్స్, టవున్. పార్క్ రోడ్, విజయవాడ—1. ఫోన్: 73220. మెసర్స్ శ్రీ తిరుమల మెడికల్ స్టోర్స్, మెయిన్ రోడ్, మండపేట. విశాఖపట్నం: మెసర్స్ రియల్ కెమిస్ట్స్, నెం. 1. టన్‌పార్క్ రోడ్, విజయవాడ—1. ఫోన్: 73220. హిందుపురం: మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్, 7, శ్రీ రామా బిల్డింగ్స్, హిందుపురం, ఆం. ప్ర. ఫోన్. 548. మెసర్ వెంకటేశ్వర ఏజెన్సీస్, 13, బి. వి. కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూరు—560 053, ఫోన్: 74207 మెసర్స్ విజయా మెడికల్ ఏజెన్సీస్, హిందుపురం. మెసర్స్ ప్రకాష్ మెడికల్ ఏజెన్సీస్, కర్నూలు.




నా నువ్వు ఎందు కలా అన్నావ్? నే నటు వంటి వాణ్ణా?"

"కాదు" అని కొన్ని క్షణాలు ఆగి మరోవైపు చూస్తూ,

"లే చిపోయి ఇతగాడితో—మాకుతో పట్నం ఒళ్ళొచ్చినప్పటాల నుంచి దెబ్బలు, తిట్లు తింటూనే ఉన్నాను" అన్నది ముత్యాలు.

"అయ్యో, పాపం! ఎప్పుడూ చెప్పలేదే. అత ను నిన్ను ఎందుకు కొట్టేవాడు?"

"పొరపాటున ఆ ఊ సెత్తాను. ఇంక ఒగ్గే య్. ఇపుడా కతలేల!" అని బాగా ముందుకు వచ్చి అతని ముఖంలో ముఖంపె ట్టి నవ్వుతూ,

"సంతోషంగా ఉన్నప్పుడు మాబా సే మాటా డేన్నుంటాను. కంపు కొడుతోంది-చుట్ట మాను మంటే మానులా. బాగాలేదంటే ముక్కు బులా కీ, కాళ్ళ కడియాలూ తీ సెయ్యాలా? అది సరె. నా కేవో తెస్తానన్నావ్. ఆ మాట మర్సిపో యావా?" అన్నది.

"లేదు, ముత్యాలూ! నీకు మంచి బహుమా నం తెస్తానన్నాను. తెచ్చాను. ఇవిగో మెళ్ళోకి గొలును, చేతులకు గాజులు" అన్నా డతను.

ముత్యాలు అవి అతని దగ్గరనుంచి తీసు కొని చాలా సేపు పరీక్షగా చూచింది. అంతలో—

"అయ్యబాబో! బంగారం నగల లాగున్నా యి. ఒట్టి కెళ్ళొండి. అల్లప్పుడు కమ్మలు పెట్టుకొన్నప్పుడు మాకు తన కిమ్మని అడిగా డు. మొదట రేపిస్తానంటే ఊరుకొన్నాడు. ఆ మరునాడు నాను గిల్టువి పెట్టుకొన్నా కనుక అడగ్గానే వి చిసిరి కొట్టాను. రెండు రూపాయ లకు అమ్ముకొని తాగేశాడు. ఈటి ఇనయం అంతే అవుద్ది. నవుకరకం అట్టుకొ న్తే మంచిది. మాకుచేత దెబ్బలూ, తిట్లూ తప్పుతా యి."

"అటువంటి వాడయితే వదిలే సెయ్యరా దూ?"

"అలా చెయ్యను. ఇంక అతగాడి విషయం మాట్లాడకు" అంటూ గొలును మెళ్ళో వేసుకొని చేతులకు గాజులు వేసుకొ న్నది. మంచం క్రింద ఉన్న పెట్టితీ సి అద్దం బయటకు తీ సి మంచంమీద కూర్చుని మెళ్ళో గొలును ఎలా ఉన్నదీ అద్దంలో చూచుకొని మురి సిపోయింది ము త్యాలు. అతను ఆమె దగ్గరకు వెళ్ళి నిలబడి,

"బాగున్నాయా" అని అడిగాడు.

ఆమె నవ్వుతూ "చాలా బాగున్నాయి! గొప్పఇంటి కోడలులా ఉన్నాను" అన్నది

"అం అలా మాట్లాడాలి."

"నువ్వు నేర్పిందేగా!"

"నువ్వు అనకూడదు. మీరు అనాలి."

"నువ్వు కాదు-మీరు—నాను కాదు-నే ను—అంతేగా" అంటూ ఆమె అతని చెయ్యి పట్టుకొని లాగింది. అతను నెమ్మదిగా చెయ్యి విడిపించుకొని దూరంగా నిలబడి,

"మనం ఈపూట సినిమాకు వెళదాం పద. దారిలో గిల్టు నగలుకూడా కొందాము" అన్నాడు.

ఆమె వెంటనే పెద్దగా—

"ఓయమ్మో! నేను రాను. ఈ ఏనం కాదు ఈ సోకు చూ సి సానిదా న్ననుకొంటారు."

"అలా ఎవ్వరూ అనుకోరు. కాకపోతే నా దానివి అనుకొంటారు."

"నేను రాను. ఈ ముద్దులూ ముచ్చటలూ అన్నీ ఇక్కడే—బయటవద్దు."

"సరే. నీ కిష్టం లేకపోతే వద్దులే. అదీకాక నీ వేష భాషలు పూర్తిగా మారేదాకా నిన్ను వెంటపెట్టుకొని అలా తిరగడం నాకూ మంచిది కాదు."

"ఆమాత్రం గేనం ఉందే!"

"అవును. నాకు బాగా బుద్ధి చెప్పావు. అది సరేగాని. గేనం కాదు జ్ఞానం అని ఎన్ని సార్లు చెప్పాను?"

ముత్యాలు సమాధానం చెప్పకుండా గబగ బా వెళ్ళి పెట్టె ఇవతలకు లాగి తెల్ల కాగితాల పుస్తకం, పెన్సులు తెచ్చుకొని, చాప వేసుకొని పొందికగా కూర్చుని చెయ్యి పట్టుకొని లాగింది.

అతను ముందు కూర్చున్న తర్వాత అతని కళ్ళలోకి చూచి నవ్వుతూ,

"ఇప్పుడు నువ్వు—కాదుమీరు అనక—రా త్రి నాను—కాదు నేను గురువులం అంతే నా?" అన్నది.

"ఆహా, నువ్వూ మాటలు నేర్చావే" అన్నా డు అతనూ నవ్వుతూ.

×× ×× ××

"ఏడు అడుగులు కలి సి నడి స్తే వారు పీ రవుతా రంటారు. మనం ఆరు నెలలు కాపురం చేశాము. నువ్వు ఏం మారావు? ఎప్పటి కప్పుడు నీ ధోరణి నీదేనయ్యో."

"సర్లెండి. సారా దుకాణం మానేత్తను. పోనీ మంచి టీ కొట్టు పెట్టుకొంటాను. కొద్దిపాటి మదుపు సరిపోతుంది."

"అదీ వొద్దు."

"మరైతే నా కేదో ఆధారం ఉండాలిగా."

"నే నున్నానుగా."

"మీ రెల్లకాలం ఇక్కడే ఉండిపోతారా? చదువు పూర్తికాగానే తుర్రుమంటారు. మరి నాకెల్లా గడుస్తుంది?"

"ఆ భయం ఏమీ లేదు. వచ్చే ఏటితో చదువు పూర్తి అయ్యేమాట నిజమే. మరో రెండు సంవత్సరాలు లా కోర్సు—అంటే ప్లీడరు పరీక్షకు చదివే చదువు చదవచ్చు. అలా నాలు గేళ్ళు ఇక్కడే ఉండచ్చు."

"ఏమో నాకు నమ్మకం లేదు. ఎల్లకాలం మన రహస్యాలు దాగుతాయా? అందులో...ఇ పుడు నేను ఒట్టి మనిషిని కూడా కాదు."

"అంటే..."

"అంటే ఏంటా...ఈమాత్రం తెలియదా? మూ డో నెల—మూ డో నెలకూడా దాటింది."

"మరి మొదటే చెప్పలేకపొయ్యావా?"

"ఏం? ఏం చే సేవారేంటి?"

అతను కొన్ని నిముషాలదాకా ఏమీ మాట్లా డకుండా ఉండిపోయాడు. ఆమె అతని భుజా లమీద చేతులు వే సి,

"మీరేం భయపడక్కర్లేదు. నేనేం అల్లరి చెయ్యను. మందూ మాకూ తిని ఇది తీ సేసుకో ను. మొదట ఆ ప్రయత్నం చేశాను. లైట్ హౌ స దగ్గర ఓ డాక్టరమ్మ ఉంది. అక్కడికి వెళ్ళి అన్నీ చెప్పుకొన్నాను. ప్రాణాపాయం వద్దు అన్నది. అందుకని ఊరుకొన్నా. మరి మీరేమో రెండు నెలలనుంచి పరీక్షలు, పరీక్ష లు అంటూ ఇటు రాకపోతిరి" అని ఆగింది.

"అవును. ఇంకా అసలు పరీక్షలు ముందు

ఉన్నాయి. మరో నెలలో అవీ అయిపోతాయి. ఆ తర్వాత మన విషయం బయట పెట్టేద్దాము."

"అంటే తల్లిని కాబోతున్న నా మెళ్ళో తాళి కట్టేస్తారా?"

"ఆఁ. అవసరం అయితే."

"ఇంకా నయం. ఎవరైనా వింటే నా ముఖాన ఊ సేస్తారు. మీ కంటే నేను అయిదారేళ్ళు పెద్ద. మీరు పెద్ద ఇంటివారు. గొప్ప చదువు చదువుతున్నవారు. పదిమందిలో గౌరవంగా బ్రతకవల ినవారు. నేనా కులం తక్కువదాన్ని. చదువులేనిదాన్ని. కూటికి లేనిదాన్ని. పల్లె గ్రామంనుంచి మొగుతో లేచి వచ్చినదాన్ని. జబ్బు మనిషి, తాగుబోతువాడి ఇంట్లో ఉన్నదాన్ని. అతగాడు నేను తన పెళ్ళాం అనే చెప్పుకొన్నాడు ఇన్నాళ్ళూ. అటువంటి దాన్ని నన్ను కట్టుకొని మీరేం సుఖపడతారు? నాకు చదువు చెప్పి, బట్టలు ఇచ్చి, నగలు కొని ఇచ్చి ఇంత ఉపకారం చేశారు. మీకు అన్యాయం చే ిన నేనేం బాగుపడతాను. వద్దులెండి" అంటూ కళ్ళు తుడుచుకొంది.

"అయితే మరేం చేద్దాం?" నెమ్మదిగా అడిగా డతను.

"ఏమీ చెయ్యొద్దు. ఇలా గడవనివ్వండి. నా చేతిలో నాలుగు డబ్బులు ఉన్నంతకాలం మొగు ఏమీ అనడు. రూపాయి ఇస్తే చాలు, వెళ్ళి తాగివచ్చి వెనక పాకలో పడుకొంటాడు. ఇన్నాళ్ళూ పూలు అమ్ముకొని బ్రతికాను. ఇప్పుడు మీ రిచ్చిన డబ్బులతో బ్రతుకుతున్నాను. నేను నీళ్ళోసుకొనే దాకా మీరు మాత్రం నాకు అండగా ఉండండి. అంతే చాలు. ఇకనుంచి కనీసం వారానికి ఒక్కసారైనా మీరు రాకపోతే నామీద ఒట్టే. సరేనా?" అన్నది.

"సరే."

"సరేనే, ముత్యాలూ, అనండి."

"అలాగే అంటాను."

"కొడుకును కంటే అందరి ముందూ ఎత్తుకొని ముద్దాడుతాననండి" అన్నది ముత్యాలు తడబడుతూ, ఉద్వేగం ఆపుకొంటూ.

"అలాగే! అలాగే అంటాను" అన్నా డతను. ఆమెలో వస్తున్న మార్పు గమనించి ఆశ్చర్యపడుతూ.

"అలాగే. అలాగే అంటా నంటారేగాని అనరేమండీ! ఒక్కసారి అనండి. ఒక్కసారి అనండి" అంటూనే ఆమె ఆమాంతం అతన్ని వాటేసుకొని పెద్దగా ఏడ్చింది.

ఆమె కెందుకంత దుఃఖం కలిగిందో అతని కేమీ అర్థం కాలేదు. ఆమె అలా ఎందుకు నిలువునా వణికిపోతున్నదో అతనికి అవగాహన కాలేదు. నెమ్మదిగా నడిపించుకొని వెళ్ళి మంచంమీద కూర్చోపెట్టి, తను ప్రక్కనే కూర్చుని,

"ఊరుకో-ఏడవకు! తప్పు! ఏడవకూడదు" అంటూ ఎన్నో విధాల సముదాయించాడు. ఆమె వెక్కి వెక్కి ఏడ్చినంత సేపు ఏడ్చి తనంతట తనే ఊరుకొన్నది. చాలా సేపు తర్వాత అతని ఒడిలో తల పెట్టుకొని, అతని చెంపలు నిమురుతూ కళ్ళు మూ సుకొన్నది.

## 3

"ఇరవై రోజులనుంచీ నీకోసం తిరగలేక చచ్చాను. ఏమైపొయ్యావో అని ఆదుర్దాపడ్డాను. చెప్పకుండా ఎక్కడి కెళ్ళావ్?" గట్టిగా అడిగాడు రామారావు గుమ్మంలో నిలబడే.

అతని దగ్గరకు వస్తూనే నెమ్మదిగా "ఎప్పుడూ" అన్నది ముత్యాలు.

"ఎప్పు డేమిటి-క్రిందటిసారి నాకు కన్పించినప్పటినుంచి ఇప్పటిదాకా."

"మొదటి వారం రోజులు ఈ ఊళ్ళోనే ఉన్నాను. లైట్ హౌ స్ దగ్గర డాక్టరమ్మ ఉన్నదని చెప్పానే-ఆవిడకు చూపించుకోడానికి వెళ్ళాను. ఒంట్లో బాగుండడంలేదు. ఆ వారం రోజూ వెళ్ళి వచ్చాను. అదీకాక ఇక్కడ మొగు గొడవ ఎక్కువైంది. అతగాడికి జబ్బూ ఎక్కువయింది. ఆ గోల పడలేక ఎ ్న-కోట


# తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగు చేసేందుకుగాను మా మంచి కనిపెట్టబడింది చికిత్సను గనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది. జబ్బు మొదళ్ళలో నుంచి కూడా పూర్తిగా నయమౌతుంది. మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి. మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది. రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివారాలను వ్రాయండి.

# దాంపత్య జీవితాన్ని ఆనందించండి




బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనందభరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా...అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి. దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

# తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టుకు డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడును చల్ల పరుస్తుంది. ఒక కోర్సులో 3 ఫైల్స్ ధర రూ. 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**SHYAM AYURVED BHAVAN (A )**
***P.O. KATRI SARAI (GAYA) PIN : 805 105***






వెళ్ళి ఓ పది రోజుల్నుండి నిన్ననే వచ్చాను. అది సరే. మాకు[illegible] మాట్లాడవద్దు అంటే మీరు వినలేదే. హాస్పిటల్కు తీసుకొని వెళ్ళారట. మంచి మందు ఇప్పించారట. పది రోజులుగా కడుపునిండా తిండి పెట్టేస్తున్నారట. నిజమేనా?"

"నిజమే. ఏం తప్పా?"

"ఆc. తప్పే. తప్పున్నర తప్పు అంటాను."

"ఏం-ఎందుకూ? అతనికి మేలు చేస్తే తప్పా?"

"పాముకు పాలు పోస్తే ఏం చేస్తుంది? అదే చేస్తాడతను."

"నీ కింత కోపం, పగ పనికిరాదు. ఒకరోజు మధ్యాహ్నం నీకోసం వచ్చాను. నీవు లోపల ఉన్నావనుకొని తలుపు కొట్టాను. ఎంత సేపటికీ ఎవరూ పలక్కపోతే ప్రక్క సందులోనుంచి వెనుక పాక దగ్గరకు వెళ్ళాను. ఆ దొడ్డి గుమ్మం తీసే ఉన్నది. విపరీతంగా దగ్గుతూ, రొప్పుతూ అతను మంచంలో పడి ఉన్నాడు. జాలివేసింది. తీసుకొని వెళ్ళి హాస్పటల్లో చేర్పించి మంచి వైద్యం చేయించాను. అడిగితే అన్నం పెట్టించాను. అతను నాతో మర్యాదగానే మాట్లాడాడు. అడక్కుండానే చెప్పాడు నీ వెక్కడకు వెళ్ళిందీ తనకు తెలియదని."

"అతగాడి వ్యవహారం ఎప్పుడూ అంతే. అవసరం ఉన్నదనుకొంటే ఎంతో మర్యాదగా, ప్రేమగా మాట్లాడుతాడు. కాని అంతలోనే అసలు రంగు బయటపడిపోతుంది. తాగి తాగి చస్తాడనుకొన్నాను. దగ్గి దగ్గి ఊపిరి వదులుతాడనుకొన్నాను. కాని పదేళ్ళనుంచి అలాగే ఉన్నాడు. వాడికి చావు రాదు—నాకు ముక్తి కలగదు."

"తప్పు, తప్పు—అలా అనవద్దు."

"మీకేం-మీ రలాగే అంటారు. నిన్న నేను ఊరునుంచి రాగానే డబ్బు అడిగాడు. లేదనను. గాజులు, గొలుసు ఇమ్మన్నాడు. ఇచ్చాను. గంట పోయాక తిరిగివచ్చి అవి నాముందు విసిరికొట్టి, ఈ గిల్టు సరుకు ఎవరిక్కావాలి? వంద రూపాయలు కావాలి ఇవ్వు అన్నాడు. నా దగ్గర అంత డబ్బు లేదంటే మీ దగ్గరకు వెళ్ళి అడిగి తెమ్మన్నాడు. మీరు ఎక్కడ ఉండేదీ తెలియదంటే కొట్టాడు. బూతులు తిట్టాడు. ఉన్న దేదో ఇమ్మంటే పది రూపాయలు ఇచ్చాను. సరాసరి సారాకొట్టుకు వెళ్ళి తాగివచ్చి, పాకలో పడుకొన్నాడు—రాత్రంతా. ప్రొద్దునే లేచి ఎటు పోయాడో ఏమో!"

"అతను ఇంత దుర్మార్గుడా?"

"ఆ విషయం మీ కెప్పుడో చెప్పాను."

"చెప్పావులే. మరి ఇక్కడ పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉన్నప్పుడు ఏదో విధంగా బయటపడరాదూ?"

"ఒకసారి అప్పటి పరిస్థితులకు తట్టుకోలేక ఇంట్లోంచి బయటకు కాలు పెట్టాను. ఇలా అయ్యాను. ఇక్కణ్ణుంచి బయటకు కాలు పెడితే ఇంక పాతాళానికే."

"అంత భయమా! అంత దుర్మార్గుడు అతనిమీద ఉన్న నమ్మకం నామీద లేదన్న మాట!"

"అలా అనుకోకండి. ముందునుంచీ మీ మాట మీద నమ్మకం ఉన్నది. నా పరిస్థితి మీకు చెప్పినా అర్థంకాదు. మాకు కొన్ని విషయలలో నాకు అన్యాయం చేసినా, మరి ఇన్నాళ్ళూ నాకీ ఇంట్లో చోటు ఇచ్చాడు. నువ్వు నాకిష్టంలేదు. అసలు నాకా కోరికే కలగడం లేదు అంటే వదిలేశాడు. పరాయి వాళ్ళను ఎవరినీ ఈ ఛాయలకే రానీయలేదు. ఏదో నాకింత వండిపెట్టి ఇంట్లో ఉండు అన్నాడు. ఇన్నాళ్ళకు నాకీ కోరిక కలిగింది. ఇప్పుడు మీతో సంబంధం పెట్టుకొన్నానని తెలిసికూడా తెలియనట్లు ఊరుకొన్నాడు. ఇదే మరొకడయితే ఊరుకొంటాడా? ఎంత చేతకానివాడై తేమట్టుకు? అమాంతం గొంతు పిసికేస్తాడు."

ఆమె మాటలకు అడ్డువస్తూ అతను నెమ్మదిగా-

"ముత్యాలూ, ఇంక మీ మాకు విషయాలు చెప్పకు. అది సరేగాని, నువ్వు మీ ఊళ్ళో ఉన్నప్పుడు నీకు చిన్నప్పుడే పెళ్ళెందుకు కాలేదూ" అని అడిగాడు.

"మా వాళ్ళు కట్నం కానుకలు ఇవ్వలేని వాళ్ళు కావడంవల్ల- అదీ కాక తల్లీ తండ్రీ చిన్నప్పుడే పోయారు. మా నాన్నకు చెల్లెలు వరుస ఒకామె నన్ను తన ఇంట్లో పెంచింది. వాళ్ళింట్లో ఎంత చాకిరీ చేశానో! పని పిల్లలా పెరిగి పెద్దదాన్నయ్యాను. అప్పటినుంచి ఆమె కొడుకు నాతో చాటుగా సరసాలాడటం మొదలు పెట్టాడు. ఎప్పుడూ మోటుగా ప్రవర్తించే వాడు. నా కంటె కొంచెం పెద్ద. చాలా పొడుగు. బక్కగా ఉండేవాడు. మనిషి కురూపి. నా కెందుకో అతన్ని చూస్తేనే అసహ్యం వేసేది. పైగా నేను ఏం చెప్పను...అప్పట్లో నాకా కోర్కె లేదంటే అర్థం చేసుకోడు. అతనో సారి ఏటి గట్టున నన్ను బలవంతం చేశాడు. కోపం వచ్చి అతన్ని ఒక్క తోపు తోసేసి ఇంటికి పరుగెత్తుకొని వచ్చి నా బట్టలూ అవీ మూట గట్టుకొని ఇంట్లోంచి పారిపోయాను. ఊరి చివర తోటలో రెండు రోజులు దాక్కొన్నాను. అప్పుడు తటస్థపడ్డాడు మాకు. నా విషయం అంతా చెప్పి ఎలాగైనా నన్ను రక్షించమని బ్రతిమలాడుకొన్నాను. మాకు నా కెన్నో మాయ మాటలు చెప్పాడు. నేను నీళ్ళలోకి త్రోసేసిన కుర్రాడు చచ్చిపోయినా, బ్రతికి బయటపడ్డ నాకు ప్రమాదం తప్పదని మరీ భయపెట్టాడు. నేను నమ్మాను. ఇంక అతను చెప్పినట్టే చేశాను. ఈ ఊరు తీసుకొచ్చాడు. కొన్నాళ్ళ తర్వాత అసలు రంగు బయట పెట్టాడు. బలవంతం చేశాడు. నేను కాదంటే కొట్టాడు. అయినా నేను లొంగలేదు. చివరకు వదిలేశాడు."

"ఎటుతిరిగీ మళ్ళా మీ మాకు విషయానికే వచ్చావు. ఇప్పటికైనా ఇక నా విషయంలోకి, మన కథలోకి రా" అంటూ రామారావు ఆమె చెక్కిలిపై చిటిక వేశాడు.

ఆమె నవ్వుతూ దూరంగా వెళ్ళి నిలబడి-

"మీరు మంచివారు. మీద చెయ్యి వెయ్యకండి. ఆc- మరచిపొయ్యాను. డాక్టర్ మ్మ మందులు రాసిచ్చింది. అవి తెచ్చి పెడతారా?"

"ఆ. ఆ. అల్లాగే-ఆ చీటీ ఇలా ఇవ్వు."

అతను ఆ పూటే ఆ మందులన్నీ తెచ్చి ఇచ్చి ఆ చీటీ మీద ఉన్న చిరునామాను బట్టి లైట్ హౌస్ ప్రాంతానికి వెళ్ళి స్వయంగా ఆవిడను కలుసుకొన్నాడు.

×× ×× ××

ఆ రోజు అతను తన గదికి తిరిగి వచ్చేసరికి తలుపు దగ్గర వేసి ఉన్నది. తలుపు

నెట్టేసరికి ఎదురుగా బల్లముందు కుర్చీలో కూర్చుని అద్దంలో చూచుకొంటూ నుదుట తిలకం దిద్దుకొంటున్న వ్యక్తి ఎవరా అనుకొం టూ గుమ్మంలోనే నిలబడిపొయ్యాడు. అత ను ఆ గది అద్దెకు తీసుకొన్నప్పటినుంచి ఆ ఇంటి యజమానిగానీ, వారి భార్యగానీ మేడ పైకి రాలేదు. ఈమె ఒక వేళ వాళ్ళ బంధువు లేమోననీ, వాళ్ళే తాళం తీ ిసి ఉంటారనీ అనుకొంటూ "ఎవరండీ" అన్నాడు అతను.

ఆమెలేచి నిలబడి అతని వైపు తిరిగి నెమ్మదిగా "నేను" అన్నది.

రామారావు ఆమెను నఖశిఖ పర్యంతం పరీక్షగా చూశాడు. నే నంటుంది ఎవరా అని కొత్తగా చూశాడు. నిండుగా పూచిన పొన్న చెట్టులా ఎంతో పొంకంగా ఉన్నది ఆమె. ఎత్తరి కావటం వల్ల కొంచెం ఒళ్ళు వచ్చినా నాజూకుతనం తగ్గలేదు. ఒళ్ళంతా నున్నగా మెరుస్తున్నది. ఆమె తల చక్కగా దువ్వుకొన్నది. జడ అల్లి వదిలేస్తే పిరుదులు తాకేలా ఉన్న నిడుపైన జుత్తుకు మంచి ఘుమ ఘుమలాడే తలనూనె రాచి, దువ్వి జడ అల్లి అందంగా కొప్పు పెట్టుకొన్నది. తలనిండా ఇన్ని మల్లెపూల చెండ్లు అలంకరించుకొన్నది. ఆ నుదురు, ఆ కనుముక్కు తీరు, ఆ నోరు ఎంతో నేర్పుగా, చిత్రంలో లా తీర్చిదిద్ది నట్టుగా ఉన్నాయి. ఆమె ఖరీదైన పట్టుచీరె కట్టింది. జరీ అంచు పట్టు జాకెట్టు వేసుకొన్నది. చేతులకు రెండు జతల బంగారపు గాజులు తొడిగింది. మెడలో రెండు పేటల బంగారపు గొలుసు క్రొత్తగా మిల మిల మెరుస్తున్నది. ముఖానికి పౌడరు రాసుకొన్నది. మెడమీద ఒత్తుగా అద్దిన పౌడరు బాగా కన్పిస్తున్నది.

"అరె, నువ్వా! మొదట ఓ క్షణం నేను గుర్తు పట్టలే దంటే నమ్ము!" అంటూ అడుగు ముందుకు వేశాడు. 'ఈమె ఇంత అందగత్తెలా ఎన్నడూ అనిపించ లేదు సుమా' అనుకొం టూ ఆమె ముందుకు వెళ్ళి,

"ఇంత షోకు చేసుకోవడం ఎప్పుడు నేర్చుకొన్నావు? ఈ చీరె, ఈ నగలూ-ఇవన్నీ ఎక్కడివీ?" అని కొన్ని క్షణాలు ఆగి గది అంతా కలయ చూచి,

"ఇంతకూ బాబు ఏడీ" అని అడిగాడు.

ఆమె తల వంచుకొని "క్షేమంగా ఉన్నాడు" అని మాత్రమే అన్నది.

"నిన్న మొన్నటి దాకా బాలింత రాలిలా కనిపించిన నువ్వు, ఇవ్వాళ క్రొత్త పెళ్ళికూతురులా-కాదు, శోభనపు పెళ్ళి కూతురులా-కాదు, ప్రౌఢలా మారిపోయావే" అంటూ అతను ఆమెను కౌగలించుకో బోయాడు.

ముత్యాలు చప్పున దూరంగా జరిగి నిలబడి నెమ్మదిగా,

"ఈ క్షణం నుంచి మీరు నన్ను తాకకండి. నేనూ తాకను. అలా అని నేను అందరి ముందూ ఒట్టువేసుకున్నాను. బాబు మీద ఒట్టు వేశాను. " అని కొన్ని క్షణాలు ఆగి,

"గత రెండు రోజులనుంచీ మీరు ఊళ్ళో లేకపోవడం మంచిదే అయింది. మొన్న పిలిపిస్తే ఈ ఇంటికి వచ్చాను. ఈ ఇంటి యజమాని ప్లీడరుగారూ, ఆయన భార్యా చాలా మంచివారు. ఆవిడే నా కీ చీరెలూ, నగలూ అన్నీ ఇచ్చింది. అమ్మాయి, అమ్మాయి అంటూ ఎంతో ప్రేమగా చూచింది. చీరె ఇలా కట్టుకోవడం, జడ అల్లుకోవడం దగ్గరనుంచి అన్నీ స్వయంగా నేర్పింది. మీరేం ఆవేశపడ ననీ, కోపగించుకోననీ, ఎవరినీ అపార్థం చేసుకోననీ మాట ఇవ్వండి-నేను జరిగినదంతా చెబుతాను" అన్నది.

"నే నలా వాగ్దానాలు చెయ్యను. అన్ని నిర్ణయాలూ నీవే చెయ్యటం, ఏమీ చేతగాని వాణ్ణిగా, చిన్న పిల్లాడి క్రింద జమకట్టి నన్నిలా శాసించడం-ఇదేం బాగాలేదు. నా కోసం కాకపోతే ఈ వేషధారణ అంతా ఎవరికోసం? ముందా మాట చెప్పు."


## తెల్లమచ్చలు

తెల్లమచ్చల వల్లగాని, ఇతర చర్మరోగాల వల్లగాని బాధ పడుతుంటే విచారించకండి. పై పూతకు రెండు ఫైయల్స్ కోసం ఉచితంగా ఆర్డరు చేయండి. ఒక్క ఐదురోజుల్లో గుణం పొందండి. ఇంగ్లీషులోగాని, హిందీలోగాని జబ్బు వివరాలు వ్రాయండి.

## తెల్లవెంట్రుకలు

(బ్రహ్మాండమైన డిస్కౌంట్)

మమ్ము మేము పొగడుకోకూడదు. మా ఆయుర్వేద కేశతైలం జుట్టు నెరవకుండా అవుతుంది. తెల్లజుట్టును నల్లబరుస్తుంది. ధర రూ. 10/. 3 ఫైయల్స్ రూ. 27/.


**Hind Ayurved Bhavan (B.H. 3)**
**P.O. Katri Sarai (GAYA) INDIA**

## మొహమాటానికి సిగ్గుపడితే నివారణ ఆలస్యం అవుతుంది వైవాహిక జీవితంలో నిజమైన ఆనందాన్ని అనుభవించండి

సిగ్గు సందేహాలతో మీ దాంపత్య జీవితాన్ని వృథా చేసుకోకండి. మీ రోగము మరియు సమస్యల పూర్తి వివరాలను వ్రాసి ఉచిత సలహాను అడగండి ఆయుర్వేద సూత్రాల పూర్తి సహకారాన్ని అందుకొని మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోండి. మీ ఉత్తర ప్రత్యుత్తరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి. యువతకు ఉచితంగా లభించే "స్త్రీ-పురుష్" గైడ్ కొరకు మాకు వ్రాయండి.

**HIND AYURVED (B.H.A.)**
**P.O. Katri Sarai (Gaya)**






"మీ తల్లితండ్రులకోసం, వాళ్ళకు చూపించడంకోసం పిన్నిగారు నాకీ వేషం వేసింది. నా పూర్వపు స్థితిలో చూస్తే వాళ్ళు నన్నూ, బాబునూ హీనంగా చూస్తారని, ఇంత ఉపకారం చేశ్యారనీ ఆమెగారు అనుకొన్నది. సరే. ఆ విషయం వదిలేయండి. మేం చేసిన పనులు ఏమీ బాగా లేదన్నారు. అవును. బాగానే లేకపోవచ్చు. కాని బాబు పుట్టినప్పటినుంచి గడచిన ఈ ఆరు నెలలూ మీరూ, నేనూ పడుతున్న బాధలు మామకూ అతను చేరదీసిన రత్తాలూ వాళ్ళూ నన్నూ, మిమ్మల్నీ ఇంత అల్లరి పెట్టడం, మీరు భయపడి ఊళ్ళో అప్పులు చేసి వాళ్ళకు మాటిమాటికీ డబ్బు ఇవ్వడం.. ఇవన్నీ బాగున్నాయేం? ఇటువంటి పరిస్థితులలో పిల్లవాణ్ణి నేను స్వయంగా పెంచలేక పోతున్నాను" అని ఇంకా ఏమో చెప్పబోతూంటే అతను అడ్డుకొని,

"ఇవన్నీ పాత విషయాలేగా! మనం పెళ్ళి చేసుకొందాం అంటే నువ్వు వద్దంటే వద్దు అన్నావు. బాబుకు రక్షణ కల్పించాలంటే అదొక్కటే మార్గమని ఎంత చెప్పినా నువ్వు వినడం లేదు" అన్నాడు అతను.

"కాని మాకు అడ్డు వస్తాడు. రత్తాలు అడ్డు వస్తుంది. మన చుట్టూ ఉన్న సమాజం అడ్డు వస్తుంది. మీ తల్లీ, తండ్రీ ఎన్నటికీ ఒప్పుకోరు. ఇన్నాళ్ళూ అతని పెళ్ళాం క్రింద చెలామణీ అయ్యాను."

"ఊరికే అనగానే సరిపోతుందా? ఈ దఫా అల్లరి చేస్తే కోర్టుకు ఈడుస్తాను. పోలీసులకు ఒప్పగిస్తాను."

"ఇవన్నీ ముందే చెయ్యవలసింది. ఇప్పుడైతే అతను దొంగ సాక్ష్యాలు తెస్తాడు. నా గత చరిత్ర అంతా కెలుకుతాడు. పోలీసులంటే అతగాడికి ఏమీ భయంలేదు. నాలుగు తన్నులు తింటాడు. కిరాయి రౌడీలకు డబ్బు ఇచ్చి, సారాయి పోయించి మిమ్మల్ని కొట్టిస్తాడు. మీరూ, నేనూ భరించలేని పరిస్థితులు కల్పిస్తాడు. వాటి అన్నింటికీ మీరు నిభాయించుకొని రాగలరని నాకు నమ్మకం లేదు. మీ జీవితం అలా సర్వనాశనం కావడం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదు."

"అలా ఏం జరగదు- నువ్వూరికే భయపడి నన్ను భయపెడుతున్నావు. పద. మన ఇద్దరం కలిసి ఏ మద్రాసో వెళదాం- పెళ్ళిచేసుకొందాం. ఆ తర్వాత ఏ గొడవలూ రావు."

"అని మీరు ఆశపడుతున్నారు. మీ చదువూ, మీ పరువూ, మీ భవిష్యత్తూ ఏమవుతాయి? అదీకాక నేను ముందే చెప్పాను మిమ్మల్ని పెళ్ళాడనని. దుమ్ములో, ధూళిలో పడి కొట్టుకొంటున్న నన్ను లేవనెత్తారు. ఆదరించారు. చదువు చెప్పారు. నాగరకత నేర్పారు. సుఖపెట్టారు. పండులాంటి కొడుకును ప్రసాదించారు. నాలుగేళ్ళ క్రిందట పెద్ద డాక్టరమ్మగారు నన్ను పరీక్షించి వైద్యం చేసి స్త్రీత్వం ప్రసాదించింది. దానికి మీరు సార్థక్యం కల్పించారు. ఆడదాన్ని-ఒక తల్లిని ... మిమ్మల్ని వేడుకొంటున్నాను. నన్ను వెళ్ళనివ్వండి" అన్నది ముత్యాలు పెద్దగా ఉద్వేగం అణచుకొంటూ.

"వీల్లేదు. ఏమైనా సరే-నువ్వు నా నుంచి దూరం కావడానికి వీల్లేదు. నేను వెళ్ళనీయను" అని పెద్దగా అరిచా డతను.

ఆ మాటలు విని క్రిందినుంచి ప్లీడరుగారూ, ఆయన భార్యా గబగబా మేడమీదికి వచ్చారు. ఆయన ఒక్క క్షణంలో పరిస్థితి అంతా అర్థం చేసుకొన్నారు. నెమ్మదిగా,

"అమ్మాయ్, ముత్యాలూ, నువ్వు పద-మా ఆవిడ కూడా నీకు తోడుగా బర్హంపురం వస్తుంది. అక్కడ నువ్వు సుఖంగా బ్రతకడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేసి వస్తుంది. రామారావుకు నేను నచ్చచెబుతాను" అన్నారు ఆయన.

కొన్ని క్షణాల తర్వాత అతన్ని చెయ్యి పట్టుకొని తీసుకొని వెళ్ళి కుర్చీలో కూర్చోబెట్టి,

"బాబును మీ నాన్నగారూ, అమ్మగారూ తీసుకొని వెళ్ళారు. దక్షిణ దేశ యాత్రలకు వెళ్ళి ఆరు నెలల తర్వాత మొన్ననే సరాసరి ఇక్కడికే తిరిగి వచ్చారు. నేను రమ్మంటేనే వచ్చారు. వ్యవహారం అంతా సర్దుబాటు చేశాను. నిన్ననే వాళ్ళు ఉత్తర దేశ యాత్రకు వెళ్ళారు యాత్రలలో ఉండగా తమకే ఈ సంతానం కలిగిందని చెప్పుకుంటారట" అని ఒక్క క్షణం ఆగి కొంచెం నెమ్మదిగా,

"మొగుడుగా చెలామణి అవుతున్న ముత్యాలు మకునూ, అతని మనిషి-ఆ గయ్యాళి గంప ఆ రత్తాలునూ పిలిపించి చెరో రెండువేలూ ముట్టజెప్పి, కాగితాలు వ్రాయించి పోలీసు ఆఫీసర్లచేత బాగా బెదురు పెట్టించి పంపించి వేశాము. పూర్తిగా నీ క్షేమం కోరే ఇలా చేశాము. మా ఆవిడ ముత్యాలు క్షేమం కోరి బర్హంపురం తీసుకొని వెళుతోంది. సరేనా. మరి ఇప్పుడైనా ఆమెను వెళ్ళనివ్వు" అన్నారు. తప్పనిసరి అని తెలుసుకొని అతను 'సరే' అన్నాడు.

ముత్యాలు నడుముచుట్టూ చెయ్యి వేసి ముందుకు మెట్లవైపుకు నడిపించుకొని వెళ్ళింది ప్లీడరు గారి భార్య. ఆ గుమ్మంలో ఆగి ముత్యాలు వెనుతిరిగి రామారావు వంక ఆప్యాయంగా చూస్తూ,

"మీపట్ల నాకు ఎప్పుడూ కృతజ్ఞత ఉంటుంది. దుద్దులూ, గాజులూ, గొలుసూ మార్పించి బాబుకు చేతికి మురుగులూ, చిన్న గొలుసూ చేయించి పెట్టాను. సరేనా" అంటూ ఇంకా ఏమో చెప్పబోతూ, పొంగి వస్తున్న ఆవేశం, దుఃఖం ఆపుకోలేక ఆగిపోయింది.

ప్లీడరుగారి భార్య,

"అమ్మాయ్, నువ్వు అనవసరంగా ఆవేశపడవద్దు. ఇంకేమీ మాట్లాడవద్దు, పద" అంటూ బలవంతాన క్రిందకు తీసుకొని వెళ్ళింది. ముత్యాలు క్రిందకు వెళ్ళేదాకా వెక్కివెక్కి ఏడుస్తూనే ఉన్నది.

"బాబు పెద్దవా డయ్యాక కూడా మా విషయం ఏమాత్రం తెలియనీయ వద్దని చెప్పండి. మీరు చెప్పి వాగ్దానం చేయించండి" అంటున్న మాటలు వినిపించాయి రామారావుకు.

అతను గుమ్మందాకా వెళ్ళాడు. ప్లీడరు గారి ఇంటి ముందున్న కారు బయలుదేరి వెళ్ళిపోయింది.

అతను భారంగా అడుగులు వేసుకొంటూ నెమ్మదిగా వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. ప్లీడరుగారు అతని భుజం మీద నిమురుతూ,

"నువ్వేం బాధపడకు. ఎవరినీ అపార్థం చేసుకోకు" అన్నారు.

అతను నెమ్మదిగా తల ఎత్తి ఆయన వంక చూస్తూ,

"మిమ్మల్ని అర్థం చేసుకోగలను. కాని ఈ మనిషి-ముత్యాలు ఎందుకిలా చేసిందో నాకు అర్థం కావడం లేదు" అని తనలో తను గొణుక్కొంటున్నట్లుగా అన్నా డతను.

ప్లీడరుగారు చిరునవ్వు నవ్వుతూ అతనికి చెవుల్లో రహస్యం చెబుతున్నట్లు ముందుకు వంగి నెమ్మదిగా "నిన్ను గాఢంగా ప్రేమించింది కనుక" అన్నారు. ★